05-03-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి ద్వారా మీకు సుమతం లభించింది, మీ బుద్ధి తాళం తెరుచుకుంది, అందుకే అందరికీ మీ బుద్ధి యొక్క సహయోగాన్ని ఇవ్వడం మీ కర్తవ్యము"

ప్రశ్న:- సంగమయుగంలో పిల్లలైన మీ లోపల ఏ ఆశ ఉత్పన్నమవుతుంది, దానిని తండ్రి మాత్రమే నెరవేరుస్తారు?

జవాబు:- సంగమంలో పిల్లలైన మీకు స్వర్గానికి వెళ్ళే ఆశ ఉత్పన్నమవుతుంది. మేము స్వర్గంలోకి వెళ్తామని ఇంతకుముందు ఎప్పుడూ ఆలోచించను కూడా ఆలోచించలేదు, ఇప్పుడు ఈ కొత్త ఆశ ఉత్పన్నమయ్యింది. ఈ ఆశను ఒక్క తండ్రి మాత్రమే నెరవేరుస్తారు, ఈ ఆశ నెరవేరిన తర్వాత ఇక ఏ ఆశా ఉండదు. దేవతల ఖజానాలో అప్రాప్తి అనేటువంటి వస్తువేదీ ఉండదని గాయనం కూడా ఉంది.

గీతము:- చివరికి ఆ రోజు నేడు వచ్చింది... (ఆఖిర్ వహ్ దిన్ ఆయా ఆజ్...)

ఓంశాంతి. భక్తులందరి కోసం తప్పకుండా ఏదో ఒక రోజు రావాలి. అందరూ భగవంతుడినే స్మృతి చేస్తారు. ఇకపోతే, అందరూ సీతలు, భక్తురాళ్ళు, అందరూ దుఃఖితులుగా ఉన్నారు. స్మృతి చేస్తూ-చేస్తూ చివరికి తండ్రి వచ్చి చేతిని పట్టుకునే ఆ రోజు వస్తుంది. వారిని నావికుడు, తోట యజమాని, పతిత-పావనుడు అని కూడా అంటారు. మేము ఆ ఒక్కరి చేతినే పట్టుకున్నామని, నాస్తికుల నుండి ఆస్తికులుగా అయ్యామని ఇప్పుడు పిల్లలకు తెలుసు. తండ్రి వారసత్వాన్ని ఇవ్వడానికి పిల్లలకు తమ పరిచయాన్ని ఇచ్చి తమవారిగా చేసుకున్నారు. తండ్రి ద్వారానే వారసత్వం లభిస్తుంది కదా. ఇప్పుడు వీరు అనంతమైన తండ్రి, పరమపిత, అందుకే భక్తులుగా ఉన్న పిల్లలందరూ వారిని గుర్తు చేసుకుంటారు. కానీ ఈ విషయాన్ని భక్తులు అర్థం చేసుకోరు. ఎంత వైభవంగా బాజా భజంత్రీలు మోగిస్తూ తీర్థ యాత్రలకు వెళ్తారు. కుంభ మేళాలు జరుగుతాయి, వేద శాస్త్రాలు మొదలైనవి చదువుతారు. ఇదంతా భక్తి మార్గం యొక్క సామగ్రి. అందుకే, వారు వచ్చి ఈ దుర్గతి నుండి విడిపించాలని భగవంతుడిని స్మృతి చేస్తారు. పిలుస్తూ ఉంటారు కానీ తండ్రి గురించి ఎవ్వరికీ తెలియదు, ఎవరికైతే తండ్రి గురించి తెలియదో వారు బిడ్డ కానట్లే. తండ్రిని గూర్చి తెలుసుకోని కారణంగా, నాస్తికులుగా అయిన కారణంగా, దుఃఖమే దుఃఖం ఉంది. తండ్రికి బిడ్డగా అవ్వడం వలన సదా సుఖమే సుఖం ఉంటుంది. తండ్రి స్వర్గ రచయిత. అక్కడకు అందరూ అయితే రాలేరు. తండ్రి నుండి వారసత్వం తీసుకునేందుకు తక్కువ సంఖ్యలోనే వస్తారు. ఇతర ధర్మాల వారందరూ ముక్తి యొక్క వారసత్వాన్ని తీసుకునేందుకు వస్తారు. తీసుకోవడమైతే అందరూ తండ్రి నుండే తీసుకోవాలి.

తండ్రి అంటారు, ఇప్పుడు నేను మీకు అత్యంత సహజమైన విషయాన్ని అర్థం చేయిస్తాను. కేవలం తండ్రినైన నన్నే స్మృతి చేయండి మరియు 5 వేల సంవత్సరాల క్రితం కూడా మీరు కలిసారు, ప్రతి 5 వేల సంవత్సరాల తర్వాత కలుస్తూ ఉంటారు, ఇది తండ్రే అర్థం చేయిస్తారు. మన కోసమైతే ఇది పాత విషయం వంటిది. కల్ప-కల్పము మీరు రాజ్యాన్ని పోగొట్టుకుంటారు, మళ్ళీ పొందుతారు. 84 జన్మలు మీరే తీసుకుంటారు. ఇది మీకు అనేక జన్మల అంతిమ జన్మ. మీరు అర్థం చేసుకుంటారు, ఇంతకుముందు మనం క్షీర సాగరంలో ఉండేవారము, మళ్ళీ వచ్చి విషయ సాగరంలో చిక్కుకున్నాము అని. క్షీర సాగరం లేదా విషయ సాగరం అనేది ఏదీ లేదు. కానీ పావనంగా ఉండేవారు, మళ్ళీ మాయా రావణుడు పతితంగా చేసాడు, ఇప్పుడు మళ్ళీ పావనంగా తయారుచేయడానికి తండ్రి వచ్చారు. పాటలో కూడా, చివరికి ఆ రోజు నేడు వచ్చింది అని అంటారు. మేము స్వర్గానికి యజమానులుగా అవ్వాలి అని భక్తి మార్గంలో మీకు ఇలాంటి ఆశ ఏది ఉండేది కాదు. ఈ విషయం అసలు బుద్ధిలో లేనే లేదు. ఈ బాబా కూడా గీతను చాలా చదివేవారు, వినేవారు. కానీ మేము రాజయోగాన్ని నేర్చుకొని నరుని నుండి నారాయణునిగా అవుతాము అన్న ఆశ అయితే ఉండేది కాదు, కానీ అప్రయత్నంగా తండ్రి వచ్చి ప్రవేశించారు. తండ్రి అంటారు, - నేను ఇప్పుడు మీ స్వర్గం యొక్క ఆశను పూర్తి చేయడానికి వచ్చాను. ఇప్పుడు స్వర్గానికి వెళ్ళేటువంటి ఆశను బుద్ధిలో ధారణ చేయండి. స్వర్గం యొక్క రచయిత తండ్రి. వారు చాలా సహజమైన రీతిలో కూర్చొని అర్థం చేయిస్తారు. అవును, కామము మహాశత్రువు, ఇదైతే సన్యాసులు కూడా చెప్తారు, అందుకే ఇళ్ళు-వాకిళ్ళను వదిలేస్తారు. అది ఒకరిద్దరి విషయము. వారి నివృత్తి మార్గపు పాత్ర డ్రామాలో ఉంది. నిజానికి వారు కూడా భక్తులే. గాడ్ ఫాదర్ అని అంటారు కానీ వారెవరు అనేది తెలియదు. మళ్ళీ భజ రాధే గోవింద్... అని అంటారు. ఎవరి భజన చేయాలి? కృష్ణుడికి తర్వాత గోవిందుడు అన్న పేరు పెట్టేసారు. ఏదైతే

విన్నారో, అది రాసేసారు. మరి గోవిందుడు అని ఎవర్ని అనాలి? గోవుల కాపరి, మురళీని వినిపించేవారైతే ఒక్క తండ్రే. ఇది మనుష్యులనే గోవుల విషయము. ఇంతకుముందు మీకు కూడా ఏమీ అర్థం అయ్యేది కాదు. ఇప్పుడు తండ్రి వచ్చి సుమతాన్ని ఇచ్చారు. మాయా రావణుడు కుమతాన్ని ఇస్తాడు, తండ్రి సుమతాన్ని ఇస్తారు. సుమతము శివబాబాది. కుమతము రావణుడిది. సుమతము అనగా శ్రీమతము, కుమతము అనగా అసత్యమైన మతము. ఇప్పుడు మీకు వ్యత్యాసం గురించి తెలుసు. మనం అసత్యమైన మతములో ఉండేవారము, స్వర్గము యొక్క ఆశ అయితే ఉండేదే కాదు. ఇప్పుడు తండ్రి కొత్త ఆశను ఉత్పన్నం చేసారు. అక్కడ అప్రాప్తి అనే వస్తువు ఏదీ ఉండదు, దేని కోసము తల కొట్టుకోవాల్సిన పని ఉండదు. ఇప్పుడు, మీ అందరికీ కొత్త ఆశ ఉంది. పురుషార్థమైతే నంబరువారుగా చేస్తారు. తండ్రి అయితే నంబరువన్ మతాన్ని ఇస్తారు కదా. ఫలానావారు ఎలాంటి వారంటే, బ్రహ్మ దిగి వచ్చినా కానీ వారి మతాన్ని తీసుకోరు అని అంటారు. ఇది అంతిమంలోని మహిమనే. మీ మహిమ చివర్లో గాయనం చేయబడుతుంది. ఎప్పుడైతే మీరు సంపూర్ణంగా అయిపోతారో, అప్పుడు వాహ్-వాహ్ అని అంటారు. ఇప్పుడైతే ఎక్కుతూ-పడిపోతూ ఉంటారు. ఇప్పుడిప్పుడే సంతోషంలో నాట్యం చేస్తారు, మళ్ళీ ఇప్పుడిప్పుడే నిర్జీవంగా అయిపోతారు. మాయ రకరకాల పద్ధతులలో దెబ్బ తీస్తూ ఉంటుంది. ఎక్కడో ఒక చోట దారం చిక్కుముడి పడేలా చేస్తుంది, దాని వలన శ్రీమతాన్ని వదిలి రావణుని మతముపై నడవడం మొదలుపెడతారు, ఇక మొరపెట్టుకుంటూ ఉంటారు.

బాబా అంటారు, అడుగడుగులోనూ జాగ్రత్తలు తీసుకుంటూ ఉండండి. శ్రీమతంపై నడవడంలోనే మీ కళ్యాణముంది. శ్రీమతంపై నడిచినట్లయితే ఈ లక్ష్మీ-నారాయణుల వలె అవుతారు అని తండ్రే మీలో ఆశను ఉత్పన్నం చేసారు కదా. ఎలాగైతే వీరు (బ్రహ్మ) తయారవుతారో, అలా తతత్వమ్ (మీకు కూడా అదే వర్తిస్తుంది). ఈ విషయాన్ని మర్చిపోకండి. కానీ మాయ ఎటువంటిదంటే, అది శ్రీమతాన్ని తీసుకునే అవకాశమే ఇవ్వదు. ఎక్కడో ఒక చోట తప్పుడు కర్మలు చేయిస్తూ ఉంటుంది. చేసిన తర్వాత మళ్ళీ వచ్చి అంటారు, బాబా మేము ఈ పని చేసాము, సలహా తీసుకునేందుకు సమయం లభించలేదు అని. ఇప్పుడేం చేయాలి, మాయ మీకు చెంపదెబ్బ వేసింది, ఇందులో తండ్రి ఏం చేస్తారు! ప్రతి విషయంలో అడుగడుగునా చాలా అటెన్షన్ కావాలి. సన్యాసులు ఎప్పుడూ కూడా - స్త్రీ-పురుషులు కలిసి ఉంటూ పవిత్రంగా ఉండగలరు అని అనరు, ఇందులో చాలా యుక్తులు ఉన్నాయి. బ్రహ్మకుమారులు, బ్రహ్మకుమారీలు అని పిలిపించుకోవడం - ఇది ఎంత పెద్ద యుక్తి. పిల్లలైన మీరు బ్రాహ్మణ-బ్రాహ్మణీలుగా అవుతారు కావున ఎక్కడా కులాన్ని కళంకితము చేయకూడదు. సోదరీ-సోదరుల సంబంధం ఎప్పుడూ తప్పుగా ఉండదు. సోదరీ-సోదరులు పరస్పరంలో వివాహం చేసుకోవడము అనేది నియమం కాదు. ఇక్కడైతే అందరూ సోదరీ-సోదరులుగా అవుతారు. ఇది ఎక్కడి ఆచారము అని దీని గురించి ఆ మనుష్యులు నవ్వుతారు. ఇది ఉన్నదే కొత్త విషయము. ఇటువంటి సలహాను ఎప్పుడూ ఎవ్వరూ ఇవ్వలేరు. మీరు బి.కె.లు కావున సోదర-సోదరీలు అయినట్లా అని ఎవరైనా అడిగితే, అప్పుడు బుద్ధిలో కూర్చోబెట్టాలి, ఎందుకంటే అందరి బుద్ధి తాళం మూసి ఉంది. వారు రాతి బుద్ధికలవారు, కావున మీరు వారి బుద్ధి తాళాన్ని తెరవాలి. అనేకానేక సెంటర్లు ఉన్నాయి, వాటిలో అందరూ స్వయాన్ని బ్రహ్మకుమారులు, బ్రహ్మకుమారీలు అని చెప్పుకుంటారు, కనుక సోదర-సోదరీలైనట్లు కదా. వారికి అశుద్ధ దృష్టి ఉండజాలదు. అది అసాధ్యము. ఇది ఈశ్వరుని యొక్క కొత్త రచన. గీతలోనైతే ఎప్పుడూ వినలేదు అని వారంటారు. తండ్రి అంటారు, ఇదైతే నేను మీకు నేర్పిస్తాను, ఇక తర్వాత శివబాబా ఉండరు, బి.కె.లు కూడా ఉండరు. ఈ జ్ఞానం ప్రాయః లోపమైపోతుంది. తర్వాత ఎక్కడ వినగలరు. ఇప్పుడు నేను మీకు రాజయోగాన్ని నేర్పిస్తున్నాను. ఎప్పుడైతే రాజధాని యొక్క స్థాపన పూర్తవుతుందో, అప్పుడిక ఇవన్నీ సమాప్తమైపోతాయి. పాండవులు రాజధానిని స్థాపన చేసారు. ఇది కూడా శాస్త్రాలలో లేదు. దేవతలైతే పావన ప్రపంచానికి యజమానులుగా ఉండేవారు. అసురులు, పతిత ప్రపంచానికి చెందినవారు. వీరికి మళ్ళీ పరస్పరంలో యుద్ధం ఎలా జరగగలదు. స్వర్గం నుండి నరకంలోకి వచ్చి యుద్ధం చేస్తారా ఏమిటి! అచ్చా, అసురులకు మరియు దేవతలకు యుద్ధం ఎలా జరిగింది? తప్పకుండా సంగమము ఉండాలి. వారు తమ సైన్యాన్ని తీసుకొచ్చి యుద్ధం చేయడం - ఈ లెక్కే కుదరదు. ఎక్కడైతే అసురులు ఉంటారో, అక్కడ దేవతలు ఉండరు. ఎక్కడైతే దేవతలు ఉంటారో, అక్కడ అసురులు ఉండరు. కనుక ఇక యుద్ధం ఎలా జరగగలదు! కౌరవులు, పాండవుల మధ్యన కూడా యుద్ధం జరగజాలదు. ఎవరైతే శ్రీమతంపై నడుస్తారో, వారు ఎప్పుడైనా ఎవరికైనా గొడవ జరిగేలా ఎలా చేయగలరు? గొడవపడేలా చేసేది మనుష్యులు. గొడవపడేందుకు లేదా జూదమాడేందుకు తండ్రి అనుమతిని ఇవ్వలేరు. జూదమాడేందుకు లేదా పరస్పరంలో గొడవపడడానికి పాండవులు ఏమైనా మూర్ఖులా.

బాబా అర్థం చేయించారు, ఇది బాబా యొక్క రుద్ర జ్ఞాన యజ్ఞము. అబలలపై అత్యాచారాలు చాలా జరుగుతాయి. విషం కోసం ఎంతగా విసిగిస్తారు. చెప్పండి, భగవంతుడు చెప్తున్నారు, కామము మహాశత్రువు, దీనిపై విజయము పొందినట్లయితే మీరు స్వర్గంలోకి వచ్చేస్తారు అని. ఈ విధంగా అర్థం చేయించడంతో చాలా మంది విజయాన్ని కూడా పొందుతారు. తర్వాత వారిని దేవి అని అంటూ పూజిస్తారు. సహాయం కూడా లభిస్తుంది. మనుష్యులైతే విని భయపడిపోతారు, స్త్రీ-పురుషులు కలిసి ఉంటూ పవిత్రంగా ఉండడము - ఇదైతే జరగదు అని. తప్పకుండా ఏదో ఇంద్రజాలం ఉంది, ఇటువంటి సత్సంగానికి ఎప్పుడూ వెళ్ళకండి అని అంటారు. ప్రారంభంలో కుమార్తెలు పారిపోయి వచ్చారు కావుననే ఈ పేరు వచ్చింది. భట్టీ తయారయ్యింది కావున తప్పకుండా పారిపోయి వచ్చి ఉంటారు కదా. బంధనాలలో ఉన్నవారికి చాలా సలహాలు లభిస్తూ ఉంటాయి. దీనికి ధైర్యం కూడా ఉండాలి. పేదవారైతే అర్థం చేసుకుంటారు, ఏం ఫర్వాలేదు, దీని కారణంగా స్వర్గ రాజ్యాన్ని మేము ఎందుకు పోగొట్టుకోవాలి అని. వారు ఇంటి నుండి పంపించేస్తారు - అచ్ఛా, మేము వెళ్ళి పాత్రలు శుభ్రం చేస్తాము, ఊడుస్తాము. పెద్ద ఇంటివారైతే ఇలా విడిచిపెట్టలేరు. ప్రారంభంలోనైతే కుమారీల పాత్ర ఉండేది. పేదవారి కోసమైతే చాలా సహజము. బాబా అంటారు - బాబా వద్దకు వచ్చారు అంటే ముందు ఊడవడము మొదలైనవన్నీ చేయవలసి ఉంటుంది. మాయా తుఫానులు కూడా తీవ్రంగా వస్తాయి. పిల్లలు గుర్తుకొస్తారు కావున అప్రమత్తత కావాలి. ముందు నష్టోమోహులుగా అవ్వండి, అప్పుడు అసలు విషయము. శివబాబాకు మతము ఇవ్వాల్సి ఉంటుంది. జ్ఞానం లభించింది, ఇక ఎలాంటి వస్త్రాలను ధరించినా పర్వాలేదు. తండ్రి మిమ్మల్ని నయనాలపై కూర్చోబెట్టుకొని స్వర్గంలోకి తీసుకువెళ్తారు. ప్రియుడి వెనుక ప్రేయసి వెళ్ళినప్పుడు కుండలో జ్యోతిని వెలిగిస్తారు. అందరినీ పుష్పాలుగా తయారుచేసి తీసుకువెళ్ళడానికే తండ్రి వస్తారు. పవిత్రంగా అయితే అందరూ అవుతారు. పాపాల భారం తలపై ఉన్నట్లయితే, అంతిమంలో లెక్కాచారాలను సమాప్తం చేసుకొని వెళ్ళాల్సి ఉంటుంది. దీని గురించే మీరు స్మృతిలో ఉండేందుకు ఇంతగా శ్రమిస్తారు, ఎవరైతే చేయరో, వారు ఊరికే ముక్తిలోకి వెళ్తారా ఏమిటి. వినాశన సమయంలో చాలా శిక్షలు అనుభవించి, తర్వాత ముక్తిధామానికి వెళ్తారు. ఆత్మ యొక్క స్వధర్మమే సైలెన్స్. మనం అశరీరులుగా అయి కూర్చుంటాము. ఈ కర్మేంద్రియాలతో పని తీసుకోము, మౌనంగా కూర్చుండిపోతారు. కానీ ఎప్పటి వరకు? ఆఖరుకి కర్మలైతే చేయాలి కదా. ఆత్మ యొక్క స్వధర్మమే సైలెన్స్ అని సాధు సత్పురుషులు మొదలైనవారు ఎవ్వరికీ కూడా తెలియదు. సన్యాసులు శాంతిని వెతకడానికి వెళ్తారు. బాబా అంటారు, శాంతి అయితే మీ మెడలోని హారము. మరి మనం అడవులకు ఎందుకు వెళ్ళాలి! మనం కర్మయోగులము. బాబా అంటారు, నన్ను స్మృతి చేసినట్లయితే, వికర్మలు వినాశనమవుతాయి. తర్వాత స్వర్గాన్ని గుర్తు చేయండి, 63 జన్మలు భక్తి యొక్క గొడవ హైరానా చేసేసింది, ఇప్పుడు మిమ్మల్ని అన్ని హంగామాల నుండి విడిపించారు.

ఇప్పుడు అశరీరులుగా అవ్వండి అని బాబా యొక్క డైరెక్షన్ లభిస్తుంది ఎందుకంటే మీరు నా వద్దకు రావాలి, తర్వాత మిమ్మల్ని స్వర్గానికి పంపిస్తాను, ఇందులో హంగామా యొక్క విషయమేమీ లేదు. భక్తి మార్గంలో మీరు ఎదురుదెబ్బలు తిన్నారు, అవైతే తర్వాత కూడా తినాల్సి ఉంటుంది. అందరూ పునర్జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ తమోప్రధానంగా అవ్వాల్సిందే. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అడుగడుగునా చాలా జాగ్రత్తగా నడుచుకోవాలి. శ్రీమతం విషయంలో తికమకపడకూడదు. ఎప్పుడూ కులానికి కళంకము తీసుకురాకూడదు.

2. తండ్రి వద్దకు వెళ్ళేందుకు పాత లెక్కాచారాలు అన్నింటినీ సమాప్తం చేసుకోవాలి. అశరీరులుగా అయ్యేటువంటి పూర్తి అభ్యాసాన్ని చేయాలి.

వరదానము:- తండ్రి సామీప్యత యొక్క అనుభవం ద్వారా స్వప్నములో కూడా విజయులుగా అయ్యే సమాన సహచరులుగా కండి

భక్తి మార్గంలో సమీపంగా ఉండేందుకు సత్సంగం యొక్క మహత్వాన్ని తెలియజేస్తారు. సాంగత్యము అనగా సమీపము. ఎవరైతే సమానంగా ఉంటారో, వారే సమీపంగా ఉండగలరు. ఎవరైతే సంకల్పంలో కూడా సదా తోడుగా ఉంటారో, వారు ఎంతటి విజయులుగా అవుతారంటే, సంకల్పంలోనే కాదు,

స్వప్న మాత్రంగా కూడా మాయ దాడి చేయలేదు. సదా మాయాజీతులు అనగా సదా తండ్రి యొక్క సమీప సాంగత్యంలో ఉండేవారు. తండ్రి సాంగత్యం నుండి వేరు చేసే శక్తి ఎవ్వరికీ ఉండదు.

స్లోగన్:- సదా నిర్విఘ్నంగా ఉండడము మరియు సర్వులను నిర్విఘ్నంగా చేయడము - ఇదే యథార్థమైన సేవ.

అమూల్యమైన జ్ఞాన రత్నాలు (దాదీల పాత డైరీల నుండి)

తమ నిశ్చయంలో స్థితులై, తమ కల్పక్రితపు నిశ్చితమైన దానిని తయారుచేసుకోవాలి. అలాగని నిశ్చితమైనదాని అనుసారంగా నిశ్చయం చేసుకోకూడదు. ఈ జ్ఞానమైతే నా భాగ్యంలోనే లేదు, ఇది నిశ్చితమై ఉంది అని చాలామంది అనుకుంటారు. కానీ అలా కాదు. నా భాగ్యంలో నిశ్చితమై ఉంది అన్న ఈ నిశ్చయాన్ని తప్పకుండా ఉంచుకోవాలి. పురుషార్థం చేసి తమ ప్రారబ్ధాన్ని తయారుచేసుకోవాలి ఎందుకంటే విశాలమైన ఫిల్మ్ అనుసారంగా తయారై అయితే ఉంది, కానీ పురుషార్థంతో ఈ నిశ్చితమై ఉన్నదానిని తయారుచేసుకోవాలి. ఎప్పుడైతే నిశ్చితమై ఉన్నదానిని యజమానిగా అయి తయారుచేస్తారో, అప్పుడే నిశ్చితమై ఉన్నది నిరూపించబడుతుంది. నిశ్చితమై ఉన్నదానిని ముందుగానే అర్థం చేసుకొని ఆగిపోకూడదు. కానీ పురుషార్థంతో ఏ ప్రారబ్ధమైతే నిరూపించబడుతుందో, దానినే ప్రారబ్ధము అని అనుకోవాలి. ఇదే జ్ఞానము. ఇకపోతే, నిశ్చితమై ఉంది అని భావించి పురుషార్థహీనులుగా అయిపోవడమనేది అజ్ఞానము. అచ్ఛా - ఓంశాంతి.